క్లుప్తంగా

రాజంపేట సీఐగా మద్దెయ్య ఆచారి



రాజంపేట : పట్టణ సీఐగా మద్దెయ్య ఆచారి గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఆయన చిత్తూరు టూ టౌన్‌లో పనిచేస్తూ ఇక్కడి బదిలీపై వచ్చారు. కాగా ఇక్కడ సీఐగా పనిచేస్తున్న నరసింహారావు జిల్లా ఎస్పీకి రిపోర్టు చేశారు. బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖ పరంగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంజలో ఉంటానన్నారు.

అయ్యప్పకు పూజలు

రామాపురం : ఎంతో పవిత్రమైనదిగా భావించే కార్తీక మాసంలో అయ్యప్ప భక్తులు మాల ధారణ చేసి మండల పూజలు నిర్వహించడం ఆనవాయితీ. అయ్యప్ప మాలధారణలో భాగంగా గురువారం మండలంలోని గువ్వల చెరువు వీరాంజనేయస్వామి ఆలయంలో పుల్లయ్య స్వామి ఆధ్వర్యంలో పడి పూజా కార్యక్రమాన్ని వైభవంగా జరిపారు. మండలంలోని పలు ప్రాంతాల నుంచి అయ్యప్ప స్వాములు పూజా కార్యక్రమానికి చేరుకొని విశేష పూజలు చేశారు. భజనలు, అయ్యప్ప స్వాముల పాటలు పడి పూజలు అభిషేకాలు నిర్వహించి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ధర్నాకు తరలిరండి



కార్మికులతో సమావేశమైన సీఐటీయూ నాయకులు

రాయచోటి అర్బన్ : విజయవాడలో ఈనెల 27, 28 తేదీలలో జరిగే కార్మిక, రైతు ధర్నాకు కార్మికులు, కర్షకులు తరలిరావాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బవరం రామాంజులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్మికులతో ఆయన సమావేశమై మాట్లాడారు. కేంద్రం రైతులకు కనీస మద్దతు ధరను ప్రకటించకపోవడం దారుణమన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లును వెనక్కు తీసుకుంటామంటూ ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8గంటల పనిదినాన్ని 12 గంటలకు పెంచుతామంటూ ప్రకటిస్తుండడం సమంజసం కాదన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెండు రోజుల ధర్నాను జయప్రదం చేయాలంటూ కోరారు. కార్యక్రమంలో చెన్నయ్య, రాంబాబు, అగ్గి రామయ్య, కార్మికులు పాల్గొన్నారు.

దళితులకు భూములివ్వండి



ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తున్న బాలిరెడ్డిపల్లె వాసులు

రాజంపేట : రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం బాలిరెడ్డిపల్లె పంచాయతీలో ఎస్సీ, ఎస్టీలకు చెందిన భూములను (అనుభవంలో ఉన్న) వారికే ఇవ్వాలని రాజంపేట ఆర్డీఓ రామకృష్ణారెడ్డికి భూ పోరాట సమితి కార్యదర్శి సి. నాగమ్మ, కేవీపీఎస్ పెంచలయ్యలు వినతిపత్రం అందజేశారు. 1155 సర్వేలోని 220 ఎకరాల భూమిని ఇవ్వాలన్నారు. ఎనిమిదవ విడత భూ పంపిణీ కార్యక్రమంలో బాలిరెడ్డిపల్లె దళితుల పేర్లు అసైన్‌మెంట్ జాబితాలోకి చేర్చాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మహేష్, రవికుమార్(సీపీఎం), శివరామకృష్ణదేవరా, జ్యోతి చిన్నయ్య, జయరామయ్య, సికిందర్‌లు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట



శివపార్వతుల కల్యాణోత్సవ దృశ్యం

చిట్వేలి : రాజుకుంట పంచాయతీ అనుంపల్లెలో మంగళవారం ప్రారంభమైన శ్రీ గణపతి, సుబ్రమణ్యేశ్వర, పార్వతీ పరమేశ్వర, నందీశ్వర శిఖర ధ్వజ ప్రతిష్టా మహోత్సవాలు గురువారం వైభవంగా ముగిశాయి. మంగళ, బుధవారాలలో విశేష పూజలు అనంతరం గురువారం ఉదయం యంత్ర ప్రతిష్ట తదితర కార్యక్రమాలు జరిపి, శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించారు. గ్రామానికి చెందిన మాధినేని సుశీల, సుబ్బారావు దంపతులు, గ్రామస్తుల సహకారంతో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. తిరుమల, తిరుపతి దేవస్థానం వారిచే అన్నమయ్య సంకీర్తనలు అందరిని ఆకట్టుకున్నాయి.

ఆదర్శం బిషప్ అరుళయ్య

కడప కల్చరల్ : దైవ సేవల్లో బిషప్ అరుళయ్య ఆదర్శంగా నిలిచారని మరియాపురం సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ ఆరోగ్యస్వామి అన్నారు. గురువారం స్థానిక శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్‌తో కలిసి ఆయన కళాశాల ఆవరణలోగల బిషప్ అరుళయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మడగలం ప్రసాద్ మాట్లాడుతూ ఏడాదిపాటు అరుళయ్య సంస్మరణగా జిల్లా వ్యాప్తంగా క్విజ్, వ్యాసరచన పోటీలు, ఆయన జీవిత చరిత్రను తెలిపే ఫోటోల ప్రదర్శనలను అన్ని చర్చిలు, విద్యా సంస్థల్లో ప్రదర్శిస్తామని తెలిపారు.

అభివృద్ధిని తెలియజేద్దాం.. జగనన్నను గెలిపించుకుందాం

- ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి అనూహ్య స్పందన
- సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు
- సర్వేల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు మేడా, కొరముట్ల, ప్రజాప్రతినిధులు



ఓబులవారిపల్లె: మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు



రాజంపేట: సుండుపల్లె మండలంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడా



చిన్నమండెం: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



చిట్వేలి: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఓబులవారిపల్లె : పార్టీలకు అతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందిస్తున్నారని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం గాదెల పంచాయతీలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కంటే చెప్పనివి కూడా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. చంద్రబాబు చేసిన మోసాలు, వైఎస్ జగన్ చేసిన అభివృద్ధి గురించి ఆలోచించాలన్నారు. ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియజేసి జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించుకుందామని కేడర్‌కు కొరముట్ల సూచించారు. అంతకుముందు కొరముట్ల పార్టీ జెండాను ఆవిష్కరించారు. రాత్రి ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా గాదెల గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి గురించి, చంద్రనాయుడు చేసిన మోసాలు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయారావు, ఎంపీపీ రామకృష్ణయ్య, సర్పంచ్‌లు కాణిపాకం సుబ్బలక్ష్మమ్మ, కృష్ణయ్య, ఎంపీటీసీ నరసింహులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొమ్మూరు భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు కొమ్మూరు నారాయణరెడ్డి, కొమ్మూరు శంకర్ రెడ్డి, కె.అమరనాథరెడ్డి, సుధీర్ రెడ్డి, ఈఓపీఆర్‌డీ రామ్మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఏ బుల్లయ్య, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నాలుగున్నరేళ్లలో విప్లవాత్మక మార్పులు

సుండుపల్లె(రాజంపేట) : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఈ నాలుగున్నరేళ్లలో సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలనతో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెలే సుండుపల్లె మండలంలోని రాయవరం, మాచురెడ్డిపల్లెలో సచివాలయం ప్రారంభోత్సవం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను వంద శాతం పూర్తి చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అదే బడ్జెట్, అదే రెవెన్యూ ఉన్నా మిగతా ప్రభుత్వాలు చేయనివి వైఎస్సార్ ప్రభుత్వమే చేసిందన్నారు. చంద్రబాబునాయుడు రాజకీయ ప్రయోజనాల కోసం అవి చేస్తాం, ఇవి చేస్తాం అంటూ కల్లబొల్లి హామీలను ఇస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, జెడ్పీటీసీ ఇస్మాయిల్, మండల పార్టీ అధ్యక్షుడు రామస్వామిరెడ్డి, జేసీఎస్ కన్వీనరు రహిమాన్‌ఖాన్, సర్పంచులు , ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. రాయవరం, మాచురెడ్డిపల్లెలో పలువురు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

సిద్దవటం : ప్రతి హామీని నెరవేర్చి ప్రజల్లో గుండెల్లో నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలుపించుకుందామని జెడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి అన్నారు. మండలంలోని వంతాటిపల్లి పంచాయతీలో గురువారం సాయంత్రం స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయకుడు పాటూరి శివారెడ్డి అధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం జరిగింది. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి ఆవిష్కరించారు. పార్టీ జెండాను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్వరిరెడ్డి ఎగురవేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ వంతాటిపల్లి పంచాయతీకి ప్రత్యేక సంక్షేమ నగదు పథకాల కింద రూ. 11,24,67,383, పరోక్ష నగదు బదలీ పథకం కింద రూ. 3,61,54,049 లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, లక్ష్మిరెడ్డి, శివారెడ్డి, ఎంపీటీసీ జి. నాగిని, జేసీఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, మండల యూత్ కన్వీనర్ చైతన్య, ప్రధాన కార్యదర్శి కె.వి.సుబ్బారెడ్డి, పార్టీ నాయకులున్నారు.

చిట్వేలి : సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, పేదలకు మంచి జరగాలన్నా మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే కావాలని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాగవరం సచివాలయంలో రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలు అందాలన్నా, పేదలకు మంచి జరగాలన్నా, మరలా జగనన్నే ముఖ్యమంత్రి కావాలని నాయకులు ప్రజలకు వివరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కళావతి, డీలర్ శంకర్ రెడ్డి, ఆకేపాటి శంకర్ రెడ్డి, జయరామిరెడ్డి, వెంకట ధర్మారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నందలూరు (రాజంపేట) : రాష్ట్రంలో సుపరిపాలన కావాలంటే మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం పాటూరు పంచాయతీలోని సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ జనం కోసం, రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించే నిజమైన ప్రజానాయకుడు మన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. అందుకే మరోసారి ఈ రాష్ట్రానికి సీఎంగా జగనన్నే ఉండాలని అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. సంక్షేమ డిస్‌ప్లే బోర్డు ప్రజల సమక్షంలో ఎంపీపీ ఆవిష్కరించారు.

గాలివీడు : విప్లవాత్మక పాలన నూతన సంస్కరణలతో పేదల జీవితాలలో వెలుగులు నింపారు కాబట్టే ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని మండల వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆవుల నాగభూషన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్‌రెడ్డి, జెడ్పీటీసీ ఖాదర్‌మొహిద్దిన్‌లు తెలిపారు. గురువారం అరవీడు గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ప్రజలు సచివాలయం వారిగా లబ్ధిపొందిన సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెడ్డప్పరెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, రెడ్డి కుమార్, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామాపురం : మండలంలోని సుద్దమళ్ల గ్రామం సచివాలయంలో గురువారం జరిగిన జగనన్న మళ్లీ ఎందుకు ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. మాట్లాడుతూ గ్రామ వలంటీర్లు, గృహసారధులు, సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని వాటి అధికారులకు తెలియజేసి పరిష్కారమయ్యే విధంగా చూడాలన్నారు. మరోమారు జగన్‌ని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జి.ప్రభాకర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

సంబేపల్లె : వైఎస్సార్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజలకు మేలు జరిగిందని భావిస్తే రాబోయే ఎన్నికలలో వైఎస్ జగన్‌కు ఓటు వేసి పట్టం కట్టాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్దన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని గురువారం నారాయణరెడ్డిపల్లి సచివాలయ పరిధిలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని సర్పంచ్ అలివేలమ్మ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ వడ్డి వెంకటరమణారెడ్డి, నాయకులు వసంత శ్రీనివాసులు రెడ్డి, వాసుదేవరెడ్డి, నాగరాజు యాదవ్, ఎంపీడీఓ నరసింహులు, రఘునాథ్, కోటీశ్వర్, వలంటీర్లు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : ఆంధ్ర రాష్ట్రం సంక్షేమాభివృద్ధితో పేదరిక నిర్మూలన జరగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వైఎస్సార్ ఆర్‌బీకే కేంద్రంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గజ్జల శ్రీనివాసులరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ దున్నూతల రఘురాంరెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ రఫీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుల్లంపేట : ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయమని మండల పరిధిలోని అనంతయ్యగారిపల్లి వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అనంతయ్యగారిపల్లి సచివాలయంలో ఆంధ్రరాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతయ్యగారిపల్లి సచివాలయం ద్వారా రూ. 19 కోట్లు ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం ప్రజలకు అందించిన పథకాలు గురించి వివరించారు. ప్రజలందరూ మరొక్కసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోనెయ్యగారిపల్లి సర్పంచ్ నాగా పుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ రామభూపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజారెడ్డి, ఈఓపీఆర్‌డీ ప్రకాశం, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

చిన్నమండెం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించారని మండల ఉపాధ్యక్షుడు ఏజాస్‌ఆలీఖాన్ అన్నారు. గురువారం చిన్నమండెం - 2 సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్య, పంచాయతీ సెక్రటరీ పద్మావతి, ఎంపీటీసీ రమేష్, సర్పంచ్ నజీర్‌అహ్మద్, జేసీఎస్ మండల కన్వీనర్ చుక్కా అంజనప్ప, కో-ఆప్షన్ మెంబర్ గౌస్ సాహెబ్, వైఎస్సార్‌సీపీ నాయకులు నిరంజన్‌రెడ్డి, సాదిక్, బర్హాన్‌ఖాన్, కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



సిద్దవటం: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



రామాపురం: మాట్లాడుతున్న గడికోట మోహన్‌రెడ్డి



సంబేపల్లె మండలం నారాయణరెడ్డిపల్లె గ్రామంలో..



ఒంటిమిట్ట: సంక్షేమ బోర్డు ఆవిష్కరణలో నేతలు



రాజంపేట: కిట్లను అందజేస్తున్న ఎంపీపీ మేడా

ఓటరు జాబితా సిద్ధం చేయండి

పెనగలూరు : ఓటర్ల నమోదుపై పూర్తి జాబితాను అందజేయాలని తహసీల్దార్ శ్రీధర్ రావు అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో డిప్యూటీ తహసీల్దార్ మురళీ కృష్ణతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కొంతమంది ఫారం- 6కు దరఖాస్తు చేసుకున్నారని, వాటిపై విచారించి పూర్తి జాబితా అందించాలన్నారు. అలాగే ఇటీవల మరణించిన వారి ఓట్లను తొలగించి నూతన ఓట్లను ఎక్కించాలన్నారు. కొన్ని గ్రామాలలో ఒక బూత్ కింద ఉన్న ఓటరు మరో బూత్‌లో ఓటు కలిగి ఉన్నారని అలాంటి వాటిపై సర్వేచేసి ఓటరుకు అనుకూలంగా ఉన్న బూత్‌కు బదిలీ చేయాలన్నారు. ప్రత్యేకంగా ఆన్‌లైన్ ద్వారా లేదా దరఖాస్తు ద్వారా ఓటరుకు నమోదు చేసుకుంటే వాటిని పరిశీలించి ఆలస్యం లేకుండా జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఓటరుల తుది జాబితా అందించాలని కోరారు. ఆర్ఐ చంద్రమోహన్ రెడ్డి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన బీఎల్‌ఓలు

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

పుల్లంపేట : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం గ్రంథాలయ అధికారి జయప్రకాష్ జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ గ్రంథాలయాలు వల్ల విజ్ఞానం పొందవచ్చని, విద్యార్థులు క్రమం తప్పకుండా పలు పుస్తకాలను చదవడం ద్వారా తమ మేథో శక్తిని పెంచుకోచ్చని తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ప్రకాష్ రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

రాయచోటి టౌన్ : భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా రాయచోటిని అభివృద్ధి చేస్తున్నట్టు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా 100 పడకల ఆస్పత్రి భవనాల నిర్మాణాలను, ఆర్టీసీ బస్టాండ్ నూతన భవనాల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విద్య వైద్యం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. నాడు - నేడు పథకం కింద ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి జరుగుతున్నాయని చెప్పారు. మహిళా జూనియర్ కళాశాల ఆవరణలోనే మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి ఆ ప్రాంగణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో 1.5లక్షల చదరపు అడుగులలో అధునాత భవనాలు నిర్మించి డిసెంబర్ 7 నుంచి 20వ తేదీల మధ్యలో ప్రారంభించానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయానికి 89 ఎకరాలు, 29 ఎకరాల స్టేడియానికి, కలెక్టర్, జేసీ బంగళాలకు 7 ఎకరాలు, స్టేట్ గెస్ట్ హౌస్‌కు 2 ఎకరాలు, ప్రభుత్వ భూములను సేకరించామన్నారు. ఈ నెల 22వ తేదీన ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బేపారి మహమ్మద్ ఖాన్, సూపరిండెంటెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్, డాక్టర్ మహేశ్వర రాజు, డాక్టర్ లక్ష్మిప్రసాద్, డాక్టర్ బండారు కిరణ్‌కుమార్, డాక్టర్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

చిరుత సంచారం లేదు

వాల్మీకిపురం : ఓబుళంపల్లి సమీపంలోని వ్యవసాయ పొలాల్లో పిల్లలతోపాటు ఓ చిరుత సంచరిస్తున్నట్లు గ్రామస్తులు స్థానిక తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అటవీశాఖ సెక్షన్ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో అధికారుల బృందం గురువారం పులి సంచారంపై ఆరా తీసింది. వ్యవసాయ పొలాలను పరిశీలించి పుకార్లన్నీ ఉత్తువేనని స్పష్టం చేశారు. సెక్షన్ ఆఫీసర్ సుధాకర్ మాట్లాడుతూ గ్రామస్థులు ఎవ్వరూ భయపడవద్దని, పులి సంచారం మాటలన్నీ పుకార్లేనని స్పష్టం చేశారు. పుకార్లను ఎవరూ నమ్మవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది శోభ, హరిశంకర్‌రెడ్డి, శేఖర్, సైపుల్లా తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన, వక్తృత్వ, ముగ్గుల పోటీలు

రాయచోటి అర్బన్ : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని నవంబరు 17న రాయచోటి డివిజన్‌లో వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు డైట్ ప్రిన్సిపల్ అజయ్‌కుమార్, ఆర్గనైజర్లు శ్రీదేవి, ఆర్.రెడ్డయ్య, రాయచోటి గ్రంథాలయ అధికారి భరత్‌కుమార్‌రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్‌లోని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు గ్రంథాలయాల చరిత్ర, ప్రస్తుత సమాజంలో ఆధునిక గ్రంథాలయాల పాత్ర అనే అంశంపై వ్యాసరచన, నేటి సమాజంలో ఆధునిక గ్రంథాలయాల పాత్రపై వక్తృత్వ, సందేశాత్మక చిత్రాలు అంశంపై చిత్రలేఖన పోటీలు ఉంటాయన్నారు. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ముగ్గుల పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి గల వారు నవంబరు 17వతేదీ ఉదయం 10గంటలకు డైట్ కళాశాలలో హాజరుకావాలని తెలియజేశారు.

లక్కీడిప్ విజేతల ప్రకటన

రాజంపేట : పట్టణంలోని టీవీఎస్ షోరూంలో ముందుగా ప్రకటించిన దసరా విక్రయాలలో భాగంగా గురువారం లక్కీ డిప్ కార్యక్రమం నిర్వహించారు. షోరూం మేనేజరు సయ్యద్ ఆసీఫ్ ఆధ్వర్యంలో చేపట్టారు. మొదటి బహుమతి కింద రిఫ్రిజరేటర్‌ను రేవూరి గంగయ్య, రెండవ బహుమతి ఎల్ఈడీ టీవీని వెంకటేశ్వర్లు, మూడవ బహుమతి మిక్సీని ఎస్.పద్మలు దక్కించుకున్నారు.

సీఎం జగన్‌తోనే పేదల అభ్యున్నతి

వీరబల్లె (రాయచోటి టౌన్) : సీఎం వైఎస్ జగన్‌తోనే పేదల అభ్యున్నతి జరుగుతుందని వీరబల్లె ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఓదివీడు గ్రామంలో సర్పంచ్ పోరుమామిళ్ల శంకరమ్మ ఆధ్వర్యంలో సచివాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత పేద ప్రజలు ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. మరింత ఆర్థికంగా ఎదగాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రిగా రావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకులు వీరనాగిరెడ్డి, శివరాం, సుబ్బరామరాజు, మాజీ సర్పంచ్ మహబూబ్ బాషా, మాజీ ఎంపీటీసీ అన్సర్ బాషా, అష్రఫ్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి

న్యాయవాదిపై దాడి చేసినవారిని అరెస్టు చేయాలి

రాయచోటి అర్బన్ : నంద్యాల జిల్లా కొలిమిగుండ్లకు చెందిన దళిత న్యాయవాది విజయభాస్కర్‌పై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని అన్నమయ్య జిల్లా ప్రజాసంఘాలు, బహుజన న్యాయవాదులు డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద గురువారం వారు నల్లబ్యాడ్జీలను నోటిగా అడ్డంగా కట్టుకుని మౌనదీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు న్యాయవాది విజయభాస్కర్‌పై దాడిచేసిన వారిపై కేసులు నమోదు చేయకపోగా తిరిగి న్యాయవాది పైనే కేసు నమోదు చేయడం దారుణమన్నారు. చట్టప్రకారం నడుచుకుంటున్న విజయభాస్కర్‌పై అరాచక శక్తులు నడిరోడ్డు పైనే దాడిచేసి అవమానించడం క్షమించరాని నేరమన్నారు. వెంటనే దాడి కారకులను అరెస్టుచేయాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం తాతయ్య, పౌరహక్కుల సంఘం నేత రెడ్డెయ్య, అన్నమయ్యజిల్లా న్యాయవాదుల సంక్షేమసమితి అధ్యక్షుడు రాజకుమార్‌రాజు, బహుజన న్యాయవాదుల సంఘం నాయకులు మందా నాగేశ్వరావు, ఉదయగిరి రామాంజులు, వడ్డెర విద్యావంతుల వేదిక నేతలు జీవానందం, మారుతిశంకర్, చల్లారెడ్డెయ్య, ఎమ్మార్పీఎస్ నేతలు నారాయణ, లక్ష్మయ్య, రామక్రిష్ణ, దళిత సంఘాల నేతలు పి.వి. రమణ, పామయ్య తదితరులు పాల్గొన్నారు.



మౌనదీక్ష చేస్తున్న ప్రజాసంఘాలనేతలు, న్యాయవాదులు

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

సంబేపల్లె : యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల ఆధ్వర్యంలో డిసెంబర్ 2వ తేదీన రాయచోటిలోని శ్రీ సాయి కళాశాలలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. వందకుపైగా కంపెనీలు, 10 వేల ఉద్యోగాలు పొందవచ్చన్నారు. కావున పదోతరగతి నుంచి డిగ్రీ అర్హత కల్గిన యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్లను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహులు, వివి ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ భద్రయ్య, ఈఓపీఆర్‌డీ రవీంద్రనాథ్, పంచాయతీ కార్యదర్శులు రవి, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



జాబ్ మేళా పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

పోటీతత్వంతోనే విద్యార్థులు రాణించగలరు

లక్కిరెడ్డిపల్లె : ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో నిర్వహించిన గ్రామంలోని సర్వే పరీక్షలలో ప్రతిభ కనబరిచిన వారికి ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం హెచ్‌ఎం వెంకటేశ్వర్లు విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీతత్వంతోనే విద్యార్థులు రాణించగలరన్నారు. పోటీ పరీక్షలు ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. గ్రామాలలో నిరక్షరాస్యత అక్షర సిద్ధ బ్యాంకుల ద్వారా నిరుపేదలు పొందిన లబ్ధి, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన కార్యక్రమాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డన్న, సుజాత, జయంతి, మహాలక్షుమ్మ, ఉమావాయి కృష్ణమ్మ, నారా నాయక్, ఆంజనేయులు నాయక్, సుబ్బలక్ష్మి, వరలక్ష్మి, గౌసియా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేసిన హెచ్‌ఎం వెంకటేశ్వర్లు

19న అరుణాచలంకు ప్రత్యేక సర్వీసు

కడప కోటిరెడ్డిసర్కిల్ : కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఈనెల 19వ తేదీన అరుణాచలంకు ప్రత్యేక సర్వీసు ఏర్పాటు చేశామని కడప డిపో మేనేజర్ డిల్లీశ్వరరావు తెలిపారు. రాత్రి 9.30 గంటలకు సూపర్‌లగ్జరీ సర్వీసును నడుపుతున్నామన్నారు. ఇప్పటికే రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని, ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.